విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, మే 2024

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి-సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

**విశాలాంధ్ర-నందికొట్కూరు:** నందికొట్కూరు ఎస్సీ నియోజకవర్గంలో సీపీఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఎంఎల్ఏ అభ్యర్థి ఆర్థర్‌ని మరియు నంద్యాల పార్లమెంటు అభ్యర్థి లక్ష్మీనరసింహ హస్తం గుర్తు కు ఓటేసి, వేయించి గెలిపించాలని, ప్రజానికానికి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నంద్యాల జిల్లాకార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. శనివారం నందికొట్కూరులోని స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యమేలుతున్న మతతత్వ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఆయనకు మద్దతుగా ఉన్న పార్టీల అభ్యర్థులను,రాష్ట్రంలో ఐదేళ్ల పాటు పరిపాలన చేసిన వైసీపీ అభ్యర్థులనుచిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్‌పార్టీలోని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలుగా ప్రజానీకాన్ని కోరుతున్నా మన్నారు. నియోజకవర్గం లో రాయలసీమకు తలమానికంగా కృష్ణానది జలాలను రాయలసీమప్రాంతానికి అందించాలని పాటు పడు తున్నారే తప్ప ఈ ప్రాంత ప్రజలకు కనీసం త్రాగటానికి మంచి నీరు అందించలేక నీళ్ల లేవని చెపుతూ సిగ్గుమాలిన వరిపాలన ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. భారతదేశంలో మళ్లీ నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే ఎన్ఆర్సీ, సీఏఏల పేరుతో ప్రజలను విడదీస్తూ ప్రజల మధ్య విద్వేషాలను పెంచు తారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నాశనం చేస్తూ ఈరాష్ట్రంలో అధికార పార్టీ కానీ ప్రతిపక్ష పార్టీ కానీ రెండు కూడా విఫలం అయ్యాయని రాష్ట్రంలోకి ప్రభుత్వరంగ సంస్థలైనటువంటి విశాఖఉక్కును, ప్రైవేటీకరణ చేయడం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వకుండా, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోవడం, పెండింగ్ ప్రాజెక్టు లు పూర్తిగా కాకపోవడం ఈరాష్ట్రంలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు రాకపోవడం ఇవన్నీ ఈ ప్రాంత వెనకబాటుకు కారణమన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నేను అధికారంలోకొస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు మరి పదేళ్ళ అవుతోంది అధికారంలో ఉండి ,ఏది 20 కోట్ల ఉద్యోగాలు అని ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుని అని వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పుకొని నేను అధికారంలోకి వస్తె ప్రతి సంవత్సరం జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఈరోజు ఎంతమందికి జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు కల్పించారని సూటిగా సీఎం ను ప్రశ్నిస్తున్నామన్నారు .ఇవన్నీ కూడా ప్రజలను మళ్లీ ఒకసారి మోసం చేయడానికి ప్రజల మధ్యకి వస్తున్నారన్నారు. ప్రజలు గమనించాలనీ, ప్రజల కోసం నిక్కచ్చిగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి ,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మోట రాముడు,ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రతాప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

### దేశాన్ని మతోన్మాద భావంతో పాలించిన ప్రధాని మోడీయే..!

**ఆత్మకూరు :** దేశాన్ని మతోన్మాద భావంతో పదేళ్లపాటు పాలించిన ప్రధాని మోడీయేనని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఆరోపించారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ దేశాన్ని మతోన్మాత భావంతో దేశంలో పదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా పాలిస్తున్న దుర్మార్గమైన ప్రధానమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక నరేంద్ర మోడీయేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దేశంలో మేము అధికారంలోకి వస్తే ఏటా ఈ కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ఆయన యువతకు ఎలాంటి హామీలను నెరవేర్చకుండా పదేళ్ల దేశాన్ని నాశనం చేశారన్నారు. ఈ దేశంలో అంతర్భాగంగా ఉన్న ముస్లింలను ఎన్ఆర్సీ, సీసీఏ, పేరుతో కులమతాల మధ్య చిచ్చులు పెడుతూ అన్నదమ్ముల్లా ఉండే వారి మధ్యన వైరాన్ని నెలకొల్పిన ఏకైక వ్యక్తి నరేంద్రమోడీ అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పేరుతో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీ ముగ్గురు కలిసి ఆంధ్రరాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడానికి వచ్చారన్నారు. శ్రీశైలం నియోజకవర్గం పాలిస్తున్న శిల్పా చక్రపాణిరెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో ఆత్మకూరు మండలానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కనీసం ప్రజలకు సాగు, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నా సరే పట్టించుకోలేదన్నారు. ఈరాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చినా వైసీపీ పార్టీ వచ్చిన ప్రధానమంత్రి మోడీ సరసన చేరి రాష్ట్రాన్ని నాశనం చేస్తారని ఆరోపించారు. ఈ మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ మళ్లీ రావాలి దాని ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈసారి ప్రజలు ఎలా అయినా సరే హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి ఇలా అయినా సరే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి అమ్మ హుస్సేన్, ఏఐటీయూసీ కేజీ రోడ్డు అమాలి వర్కర్స్ యూనియన్ లల్లు, చాంద్‌బాష, కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకట శివుడు, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు స్వాతి, మహిళా సంఘం తాలూకా కార్యదర్శి మూర్తుజాబీ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా రవి నాకు మంచి మిత్రుడు-సినీ హీరో అల్లు అర్జున్

**విశాలాంధ్ర-నంద్యాల:** శిల్పా రవి నాకు మంచి మిత్రుడు, నాకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదు..కేవలం తనకున్న వ్యక్తిగత స్నేహంతోనే నంద్యాలకు వచ్చానని సినీహీరోఅల్లుఅర్జున్ అన్నారు. శనివారం నంద్యాలకు వచ్చిన అల్లు అర్జున్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి నివాసానికి వచ్చారు. ఈసందర్భంగా అల్లుఅర్జున్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రవి వద్దన్నా నేనే తనను అభినందించడానికి, శుభాకాంక్షలు చెప్పడానికి నంద్యాల వచ్చానన్నారు. అతనితో నాకూ, నాకుటుంబానికి కున్న అనుబంధమే నన్ను ఇక్కడకు వచ్చేలా చేసిందన్నారు. శిల్పా రవి మంచి మెజార్టీ తో గెలుపొందాలని అల్లు అర్జున్ ఆకాంక్షించారు. అంతకు ముందుస్థానిక పురపాలక సంస్థ కార్యాలయం వద్ద అల్లు అర్జున్ అభిమానులు, వైసీపీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసానికి ర్యాలీగా చేరుకుని ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో సేద తీరారు. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాస ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది.

## విజయం మనదే...పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండండి

**విశాలాంధ్ర-డోన్ :**డోన్ నియోజకవర్గంలో తన విజయం కోసం ప్రచారంలో కష్టపడిన ప్రతి ఒక్కరికి బిజెపి, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన శనివారం ఒక పత్రికా ప్రకటనలో తాను డోన్ పట్టణంలో అడుగు పెట్టిన నాటి నుంచి తన కుటుంబ అభిమానులు, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. వారందరి కష్టం ఫలితంగా గత 40 రోజులుగా ప్రచార కార్యక్రమం సవ్యంగా సాగిందని స్పష్టం చేశారు. తాను విజయం సాధించాలన్న లక్ష్యంతో కృషి చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి కెయి కృష్ణమూర్తి, మాజీ మంత్రి కెయి ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఎండలను లెక్క చేయకుండా కార్యకర్తలు పడిన కష్టాన్ని తాను నిత్యం గుర్తుంచుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఇంత కాలం కష్టపడిన వారంతా పోలింగ్ ముగిసే వరకు ఇదే పట్టదలను కొనసాగించి ప్రతి ఓటరు ఓటింగ్‌లో పాల్గొనేలా చేయాలని ఆయన కోరారు. చంద్రబాబు పై నమ్మకంతో బెంగుళూరు, హైదరాబాదు వంటి ప్రాంతాల నుంచి ఓటేసేందుకు వచ్చారని వారికి పోలింగ్‌లో సహకారం అందించాలని సూచించారు. గత అయిదేళ్ల కాలం నుంచే కాకుండా తన ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలపై కూడా ప్రత్యర్థి బుగ్గన వేధింపులకు గురి చేసిన విషయం తనకు తెలుసునని వారెవరూ భయపడాల్సిన పని లేదని ధైర్యం చెప్పారు. ఇక ముందు కూడా ఆయన అలాగే ప్రవర్తిస్తాడని అయినా పట్టించుకోవద్దని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తన విజయమే కాకుండా రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలో టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలతో పాటు ఇతరులను ఇబ్బంది పెట్టిన వారెవరినీ వదిలి పెట్టే ప్రశ్నే లేదని హెచ్చరించారు.

## యువతి అదృశ్య కేసు నమోదు

**విశాలాంధ్ర-బనగానపల్లె:** యువతి మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు నందివర్గం ఎస్సై తిరుపాల్ తెలిపారు. నంది వర్గానికి చెందిన సాయిలావణ్య శనివారం ఉదయం నుంచి కనిపించక పోవడంతో తల్లి సుబ్బలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## నమ్మిన వారికి సున్నం పెట్టడమే ఆర్థిక మంత్రి నైజం

**విశాలాంధ్ర-డోన్ రూరల్:** నమ్ముకున్న వారికి సున్నం పెట్టడమే ఆర్థిక మంత్రి బుగ్గన నైజం అని ఇటీవల టీడీపీ పార్టీలో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్రి కే హరికిషన్ అన్నారు.మొదటి నుండి పార్టీలోని కార్యకర్తలకు ఎటువంటి న్యాయం చేయకపోగా ఇతర పార్టీలలో నుండి వచ్చిన డబ్బున్న వారికి పదవులు, అధికారం ఇచ్చి ఆదరించి పార్టీ తరపున ప్రచారం చేసి, కేసులు నమోదు చేయించుకొని పార్టీ అధికారం లోకిరావడం కోసం కష్ట పడ్డ మాలాంటి వారికి ఈ రోజు అన్ని రకాల అక్రమ వసూళ్ళు అంటూ ఆరోపణలు చేయడం మంత్రి బుగ్గనకు తగదన్నారు.మీపార్టీలో ఉంటే మంచి మార్కులు వేయడం మరో పార్టీలో చేరితే అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదని తెలిపారు.ఎక్కడైనా అభివృద్ధి పనులకు స్థలాలిస్తే ఆ స్థలదాతల పేర్లు పెట్టడం చూశాము కానీ ఇప్పుడు కొత్త ప్రయోగం చేసిన ఘనత మన మంత్రి బుగ్గనకే దక్కుతుందని తెలిపారు. ఈసమావేశంలో టీడీపీ నాయకులు ఫణిరాజు, ఓంప్రకాశ్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## బీసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించండి

**విశాలాంధ్ర బనగానపల్లె :** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మిట్టపల్లె సర్పంచు తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీసీ కుటుంబం నియోజవర్గంలో చేస్తున్న సేవ గుణానికి, అధికారంలో ఉన్నా లేకపోయినా అభివృద్ధి కొరకు తపించే బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ది జరుగుతుందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం గల చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతన్నారు.ఈ కార్యక్రమంలో రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి పాటుపడుతాం-టీడీపీ జెండా రెపరెపలాడిస్తాం..!

**విశాలాంధ్ర-కొలిమిగుండ్ల:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి ఎన్నికల్లో విజయం సాధించగానే అన్ని రంగాలలో వెనకబడిన కొలిమిగుండ్ల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని టీడీసీ సీనియర్ నాయకులు ఓ. బాలిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని ఆయన స్వగృహంలో విలేకరులతో ప్రత్యేక సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 38 ఏళ్లుగా రాజకీయ అనుభవం కలిగి ఉండి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఎర్రబోతుల వెంట నడిచిన ఆ కుటుంబం లోని ఐదుగురికి మాత్రం రాజకీయ పదవులు దక్క యన్నారు. గత ఎన్నికల్లో ప్రస్తుతఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విజయానికి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి అండగా ఉన్నప్పటికి మండల అభివృద్ధికి వారు చేసిందిఏమి లేదన్నారు. అల్ట్రాటెక్, రాంకో, ప్రిజం, దాల్మియా, పవర్ గ్రిడ్, రాంకో రైల్వే లైన్ తదితర వాటిలో ఎర్రబోతుల, కాటసాని, సీఎంఓ చెప్పుకునే కొందరు పనులను దక్కించుకుంటూ మిగిలిన వారి నోట్లో మట్టి కొట్టుతున్నారన్నారు. జూన్ 4 తరువాత అంతు చూస్తామని మండల కన్వీనర్ రోడ్డు షో లో మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఐదేళ్లుగా అభివృద్ధిని పట్టించుకోని అధికార పార్టీ వారు గాలి మాటలు మాట్లాడడం వారికి చెబుతుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే సిమెంట్ ఫ్యాక్టరీ సిఎస్ఆర్ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తామని అవుకు రిజర్వాయర్ నుండి మండలానికి సాగు తాగునీరు అందిస్తామని, సిమెంట్ పరిశ్రమలలో భూములు కోల్పోయిన రైతులతో పాటు స్థానికులకే ఉద్యోగ ఉపాధి కల్పిస్తా మని, రామ్కోకు భూములిచ్చిన 8 గ్రామ పంచాయతీల్లో వారికి మైనింగ్లలో టిప్పర్లను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని, సిమెంట్ లారీలకు తార్పాల్ కప్పే పనిని ఆ గ్రామాలకే అప్పగిస్తామన్నారు.రాంకో భూములలో రైతులు పంటలుసాగు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. వైసిపి నాయకులు మండలానికి ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తారో చెప్పాలన్నారు.

## భూకబ్జాలు కాకుండా ఉండేందుకే భూ హక్కు చట్టం- ఎమ్మెల్యే గంగుల

**విశాలాంధ్ర-చాగలమర్రి:** భూ కబ్జాలు, బలవంతపు రిజి స్ట్రేషన్లు, జరగకుండా ఉండేందుకు కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం భూహక్కు చట్టం ప్రవేశ పెట్టిందని ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారంమద్దూరులో ఎన్నికల రోడ్ షో నిర్వహిం చారు. ఈసందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో 6 నెలల క్రితం భూహక్కు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, తెలియకుండా ప్రజలకు వివరించి చెప్తే వినే వారు ఎవరూ లేరన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనలో భాగంగా భూహక్కు చట్టం గురించి సభలో మాట్లాడితే చంద్రబాబు నాయుడు ఎందుకు నోరు మెదపలేదని ఆయన ప్రశ్నించారు. ఈ భూహక్కు చట్టం గురించి టీడీపీ నాయకులు అర్థ రహితంగా మాట్లాడుతున్నారన్నారు. వారి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీ నిబద్ధతగల ఉండే నాయకుడిని ఎన్నుకుంటే అభివృద్ధి మరింత జరుగు తుందన్నారు. మాకుటుంబం పాలనలో ఉన్నప్పుడు, నేను అభివృద్ధి చేశాను కాబట్టే ఓట్లు అడిగేందుకు మీ ముందుకు వచ్చానన్నారు. ఈ ప్రచారంలో ఎంపీపీ వీరభద్రుడు, సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి, వైసిపి రాష్ట్ర సేవల ప్రధాన కార్యదర్శి చుండూరు వెంకటరమణ, సాల్మను షరీఫ్, ఎంపీటీసీ బేబమ్మ, జమాల్, బ్రాహ్మణపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కందుల వెంకట్రాంరెడ్డి, లక్ష్మీనారాయణ చిన్న దస్తగిరి, శివ, పెద్ద రాముడు, మనోహర్‌రెడ్డి, రమణారెడ్డి వెలుగోటి వెంకటరామిరెడ్డి ముడియం చిన్ననాయుడు, ఏసన్న, వలిసా గారి రఫీ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టరు ఢీకొని వ్యవసాయ కూలీ మృతి

**విశాలాంధ్ర-చాగలమర్రి :** మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ చిన్నమాభాష(46) ట్రాక్టరు ఢీకొని మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై రమణయ్య తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ చిన్నమాబాషా అదే గ్రామానికి చెందిన దస్తగిరి వ్యక్తి పొలంలో కూలీ పనికి వెళ్లారు. అక్కడే పొలం గట్టుపై ఉన్న వ్యక్తిని గ్రామానికి చెందిన ట్రాక్టరు ఢీకొంది. వెంటనే చిన్నమాబాషా ఎగిరి పక్కనే ఉన్న గుంతలో పడ్డాడు. వెంటనే స్థానికులు చాగలమర్రి కేరళ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య జమాల్బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.సుధారాణి

**విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ :** శ్రీశైలం నియోజకవర్గం,నంద్యాల జిల్లా ,ఆత్మకూరు పట్టణంలోని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శనివారం రిటర్నింగ్ అధికారిని కె. సుధారాణి పొలిటికల్ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో సుధారాణి మాట్లాడుతూ అన్ని పార్టీలవారు ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని, ఎన్నికల్లో పొలిటికల్ పార్టీలు తీసుకోవాల్సిన సూచనలు, సలహాలు ఇచ్చారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అల్లర్లకు తావు లేకుండా ప్రజలు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ఏ విధమైన సమస్యలు ఉన్న తమకు సంప్రదించాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐ నాగభూషణం, సీఐ లక్ష్మీనారాయణ,స్పెషల్ ఐపీఎస్ అధికారిణిలు వైశాలి జైన్, నిషా యాదవ్ , అన్నుటాటులు ,రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చెంచుల జీవన ప్రమాణాలు మెరుగుపరించి టీడీపీయే

**విశాలాంధ్ర-ఆత్మకూరు** రూరల్: మండల పరిధిలోని పెచ్చెర్వు గూడేనికి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బుడ్డా రాజ శేఖర్‌రెడ్డి శని వారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. బుడ్డాకు చెంచులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చెంచు గిరిజనులు, చెంచుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు తెలుగుదేశం కృషి చేస్తుందన్నారు. వైసీపీ పాలనలో చెంచుల జీవితాలు దుర్భరంగా మారయని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే చెంచులకు సంక్షేమానికి కృషి చేస్తామని బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ సూపర్ సిక్స్‌తో ప్రతి కుటుంబానికి లబ్ధి



**విశాలాంధ్ర-బనగానపల్లె :** తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ది జరుగుతుందనిమాజీ ఎంపీటీసీ హుస్సేన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జోలాపురంగ్రామంలో తెలు గు దేశంపార్టీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలు మేరకు సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

**విశాలాంధ్ర-జూపాడుబంగ్లా:** వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమని టీడీపీ మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. శనివారం తుడిచెర్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు పూర్తిగా విసుగు చెందారన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యను ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించుకోవాలని కోరారు.

## డోన్ లో రూ.3,500 కోట్లతో చేసిన అభివృద్ధి కనపడలేదా..!

### ఎక్కడా సీటివ్వమని తేల్చే చెప్తే డోన్‌కి వచ్చి అడ్డా అంటారా..!
### డోన్ అడ్డా అయితే పార్టీ కార్యాలయం ఫంక్షన్ హాల్‌కి ఎందుకెళ్లింది.
### పాత బస్టాండ్ సర్కిల్ వద్ద బహిరంగ సభలో మంత్రి బుగ్గన

**విశాలాంధ్ర- డోన్ రూరల్:** కోవిడ్ విపత్తులో భయంతో మనుషులు లేక నిర్మానుష్యంగా మారిన రోడ్లు, ఫైట్లలో తిరిగి రాష్ట్ర ప్రజలను కాపాడుకున్నామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. నాడు కరోనా కాలంలో కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి ఏం చేశారని మంత్రి బుగ్గన ప్రశ్నించారు. పట్టణంలోని పాతబస్టాండ్ సర్కిల్ సమీపంలో శనివారం మంత్రి బుగ్గన భారీ బహిరంగ సభ నిర్వహించారు. అంతకు ముందు ఫ్లై ఓవర్ నుంచి మొదలుపెట్టి పాత బస్టాండ్ గాంధీ బొమ్మ సర్కిల్ దగ్గరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం మంత్రి బుగ్గన మాట్లాడుతూ మంత్రి బుగ్గన అందుబాటులో లేరని ప్రచారం చేస్తున్న కూటమి అభ్యర్థి కోట్లకు డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా రూ.3,500 కోట్లతో పూర్తి చేసిన 195 ప్రాజెక్టుల అభివృద్ధి కనపడలేదా అని ప్రశ్నించారు. ఎక్కడా సీటివ్వలేమని తేల్చి చెబితే అన్ని ప్రయత్నాలు చేసి గత్యంతరం లేక డోన్ కు వచ్చి అడ్డా అంటారా అని మండిపడ్డారు. డోన్ 'కోట్ల' అడ్డా అయితే టీడీపీ కార్యాలయం ఫంక్షన్ హాల్ లో ఎందుకు పెట్టుకున్నారో చెప్పాలని నిలదీశారు. ఇటీవల గృహప్రవేశం చేసి పూజలు నిర్వహించిన ఇల్లైనా కోట్ల సొంతమా కాదా అనడిగారు. పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా పదవులు అనుభవించిన కోట్ల డోన్ కు ఏం చేశారో చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. కనీసం ఏనాడైనా ప్రజలకు మంచి చేసే పని చేసారా అని, ఇప్పుడు కోట్ల డోన్ పై అభిమానం కురిపిస్తున్నారని అంత అభిమానం చూపేవారు డోన్, ఆలూరు, ఎమ్మిగనూరు, కర్నూలు ప్రజలు 5సార్లు ఎందుకు ఓడించారో చెప్పాలన్నారు. దొంగ కేసులు పెట్టేది ఇటీవల దొంగల ఇంటికి వెళ్లి దోపిడీ చేసుకోమ్మని ప్రోత్సహించింది మీరు కాదా అని మంత్రి బుగ్గన నిలదీశారు. మీరే చూసుకోండి..మీరే దోచుకొండంటూ పట్టణం లోని వార్డులను వేలం వేసి నట్లు మాట్లాడింది మీరు కాదా అని ప్రశ్నించారు. నీతి, అవినీతికి మధ్య యుద్ధం అని కోట్ల మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. డోన్ లో ఫ్లైఓవర్ పొడవు ఎందుకు పెరుగుతూ పోయిందో ప్రజలకు చెప్పాలన్నారు. అంగళ్లు, బియ్యం, బెల్లం అన్నింటిపై వసూళ్లు, దందాలు చేసిందెవరో స్పష్టతనిస్తే బాగుంటుందన్నారు. కీలకమైన రాష్ట్ర విభజన సమయంలో వంటవార్పులతో సీమప్రజలు రోడ్ల మీద పడితే తమరికి కేంద్ర మంత్రి పదవి ఏ నీతిలో వచ్చిందో చెప్పాలన్నారు. ఐదేళ్ల వైసీపీపాలనలో ఏ ఒక్క అవాంఛనీయ సంఘటన గానీ, ఘర్షణ గానీ జరిగిందా అని ప్రజలను అడిగారు. ఎన్నో అమాయక ప్రాణాలను బలిగొన్నప్పుడు ఆ కుటుంబాల మనోవ్యథని మీ కలయిక తీరుస్తుందా అని ఘాటుగా స్పందించారు.

## ఐదేళ్ల అవినీతి అక్రమాలకు ఓటుతో సమాధానం చెబుదాం..!

**విశాలాంధ్ర-చాగలమర్రి :** ఐదేళ్లుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవినీతి, అరాచక అక్రమాలకు రాష్ట్ర ప్రజలు, నియోజక వర్గ ప్రజలు ఓటుతో గట్టిగా సమాధానం చెప్పాలని, తెదేపా, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున దాగలమర్రిలో రోడ్షో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ, యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్రెడ్డి, జనసేన నియోజకవర్గ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డిలతో తెదేపా, జనసేన శ్రేణులు పెద్దఎత్తున గజమాలలతో ఘన స్వాగతం పలికారు. స్థానిక అడ్డవాగు నుంచి ప్రారంభమైన రోడ్ షో పాత బస్టాండుకు చేరుకోగానే జన సంద్రంగా మారిపోయింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కిక్కిరిసిపోయాయి. మెయిన్ బజారు, గాంధీ సెంటరులో ఇసుకేస్తే రాలనంత జన ప్రభంజనంతో అఖిలప్రియకు ప్రజలు స్వాగతం పలికారు. గాంధీ సెంటరు మీదుగా పెద్దమకాం చేరుకుని అక్కడ భూమా అఖిలప్రియ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటమి భయంతో ఎన్నికల తరువాత జగన్మోన్రెడ్డి లండన్ వెలిపోతున్నారని విమర్శించారు. ఇక ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గత 5ఏళ్లుగా అభివృద్ధిని విడిచిపెట్టి నిద్రపోయాడన్నారు. ఇప్పుడు లేచి ఎన్నికల ప్రచారంలో జగన్ ను చూసి తనను గెలిపించాలని ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. ఈ వైకాపా ప్రభుత్వంలో ఆళ్లగడ్డలో జరిగేది అభివృద్ధి కాదని కేవలం వ్యాపారం మాత్రమే జరుగుతుందన్నారు. రాష్ట్రప్రజలు టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే ఆళ్లగడ్డలో 3పరిశ్రమలను ఏర్పాటు చేయిస్తామన్నారు. నియోజక వర్గంలోని దాదాపు 5 వేల మంది యువతకు ఉద్యోగాలిప్పిస్తానని హామీ ఇచ్చారు. కూటమిలో భాగంగా బీజేపీతో కలసి ఎన్నికల్లోకి రావడంతో వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని,రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతికి టీడీపీ అన్నిరకాలుగా కృషి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ బాష, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జున్ను ప్రసాద్‌రెడ్డి, బీసీ సెల్ స్పోక్‌పర్సన్ నాగరాజు, టీఎన్టీయూసీ కార్యదర్శి నరసింహులు, నాయకులు కొలిమి ఉసేన్వలి, షరీఫ్, అలంసాగారి హనీఫ్, మౌలాలి, మాబులాల్, అజీం, గఫార్, అవులప్రతాప్, జెట్టి నాగరాజు,గఫార్,మాబులాల్,అజీం,కరీముల్లా, బాజారసూల్, వెంకటయ్య, జోసఫ్, రాజేష్, నాగూర్, రమేష్, టైలర్ ఖాదర్, అబ్దుల్లా, నూర్ భాషా, ఇర్షాద్, వివిధ గ్రామాల సాయకులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, మే 2024



# ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

**విశాలాంధ్ర-కల్లూరు:** దేశ రాజ కీయాలమార్పులుభాగంగా, నీతి వంతమైన ప్రజాపరిపాలన కొన సాగించడం కోసం ఇండియా వే దిక బలపరిచినఅభ్యర్థులను గెలి పించండి అని పాణ్యం అసెంబ్లీ సీపీఎంఅభ్యర్థి డి.గౌస్ దేశాయి, నంద్యాల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి జె.లక్ష్మీనరసింహప్రజలను కోరా రు. దేశవ్యాప్తంగా బిజెపి పరిపాలనలో రాజకీయాలు భ్రష్టు పట్టి పోయాయన్నారు.రాజకీయమంటే ప్రజల కోసం అభి వృద్ధి కోసం అన్నది పోయి, కులం మతం పేరుతో కొనసాగే రోజులు వచ్చాయన్నారు. రాష్ట్రం లో ఉన్న జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబులు కూడా బిజెపి పాపంలో భాగస్వామ్యం కావడంతో పాటు, బిజెపి విధానాలనే కొనసాగిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా మైనార్టీలు, దళితులపై దాడులు జరుగుతున్న కిమ్మన కున్న ఆపార్టీలు ఈఎన్నికల్లో మాత్రం వారి పై ప్రేమఉన్నట్లు మొసలి కన్నీరు కారుస్తున్నాయన్నారు.మణిపూర్ మారణ హెూమం పై దేశంలో ఉన్న ప్రతిపక్షాలన్నీ అవిశ్వాస తీర్మానం పెడితే, బిజెపికి అనుకూలంగా ఓటు వేసిన ఈరెండు పార్టీలకు ఓటు అడిగే హక్కు ఎక్కడిదని వారు విమర్శించారు. పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సిపిఎం పార్టీ అభ్యర్థి గౌస్ దేశాయి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు బ్యాలెట్ నెంబర్ 3 పైన, నంద్యాల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి జె లక్ష్మీనరసింహ హస్తం గుర్తు బ్యాలెట్ నెంబర్ 4 పై మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించవలసిందిగా ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అభ్యర్థించారు.

# ఇండియా కూటమిని గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

**విశాలాంధ్ర-పత్తికొండ:** ఇండియా కూటమిని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామ చంద్రయ్య ఓటర్లను కోరారు.శనివారం మండలంలోని చక్రాళ్ళ,కురువలదొడ్డి,రాతనకొత్తూరు, రామచంద్రాపురం, పట్టణం లోని మడ్డిగేరి, బ్రాహ్మణ వీధిల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని, ఎన్నికల సమయం లో మాత్రమే ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ఈఎన్నికలలో వైసీపీ, తెలుగుదేశం పార్టీలను ఓడించి ఇంటికి సాగనంపాలన్నారు. ఇండియా కూటమిని గెలిపించినట్లయితే, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. జిల్లాలో 106 చెరువులకు నీళ్లు నింపుతామని, హంద్రీ నీవా కాలువ కింద ఉన్న కుడి ,ఎడమ కాలువల ను పూర్తిచేసి పంట పొలాలకు సాగునీరు అందిస్తామన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 100 పడకలకు పెంచుతామన్నారు.పత్తికొండ చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గా మార్చి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య, ప్రజానాట్యమండలి నాయకులు వెంకటరాముడు, శివయ్య, తిమ్మ గురుడు, ప్రజా సంఘాల నాయకులు గుండు బాష, నెట్టి కంటయ్య, ఎంకే. సుంకన్న, రాజప్ప, ఓబులేసు, పెద్దముని తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సీపీఐ పార్టీ ప్రచారం

**వెల్దుర్తి:** మండల కేంద్రంలో సీపీఐ బృందం శనివారం చివరి రోజు కావడంతో జోరుగా ప్రచారం నిర్వహించారు.సీపీఐ మం డల కార్యదర్శి టి.కృష్ణ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇండియా కూటమి అభ్యర్థులను, పత్తికొండ నియోజకవర్గం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రామచంద్రయ్య, ఎంపీ రాంపుల్లయ్య యాదవ్‌లను గెలిపిస్తే కలిగే ప్రయోజనాలు రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతుధర, మొదటి ఏడాది కేంద్రం ప్రారంభ 30 లక్షల రాష్ట్రం ద్వారా2.25 లక్షల ఉద్యోగాలు, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400 వేతనం, వృద్ధులకు వితంతువుకు రూ.4వేల నుండి రూ.6వేల ఫించన్, రైతురుణమాఫీ రూ.2 లక్షల వరకు, పదేళ్ల పాటు ప్రత్యేక హెూదా గ్యారెంటీ, ఇల్లు లేని వారికి రూ.5 లక్షలతో ఇల్లు, కేజీ టు పీజీ, వర్కింగ్ ఉమెన్ కోసం రెట్టింపు, ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టం, వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న మాదులు, రాజు, సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డగా వచ్చా ఓటుతో ఆశీర్వదించండి

**విశాలాంధ్ర-ఎమ్మిగనూరు :** బీసీ బిడ్డను మీ దగ్గరకు వచ్చా ఓటుతో ఆశీర్వదించాలని వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక ప్రజలను కోరారు. శనివారం పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ఎన్నికల ప్రచారం చేపట్టారు. కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శివన్న నగర్ నుండి అబ్బాటాకీస్, ఎన్టీఆర్ కాలనీ బోర్డ్, సోగనూరు రోడ్డు, బిఎన్ రైస్‌మిల్, కోట స్ట్రీట్, మల్లారి వీధి, తేరు బజారు, లక్ష్మీ పేట, కళ్ళ పెంట, సంజీవ్‌నగర్, మాలకొండయ్య హాస్పిటల్, బడేసాదర్గా, మాల గేరి, తిలక్‌నగర్, కమిటీరోడ్డు, కమిటీసర్కిల్, ఎమ్మెస్ నగర్, ఎల్లమ్మ బీడు మీదుగా రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా బుట్టారేణుక మాట్లాడుతూ బీసీ మహిళ చేనేత ఆడబిడ్డని నాకు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చింది. మీరందరూ మే 13 న జరిగే అసెంబ్లీ ఎలక్షన్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి ఆశీర్వదిస్తే నేను ఎమ్మెల్యే మీ ముందుకు వచ్చి మీ వార్డులోనే సమస్యలు తెలుసుకొని సమస్యలను తీరుస్తానన్నారు. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీకు సేవ చేసుకుంటానని, మాచాని సోమప్పతాతగారైన ఎమ్మినూరులో నాకు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తాతగారు పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో అదేవిధంగా నేను కూడా పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని. చేనేతలకు టెక్స్‌టైల్ పార్క్ తీసుకొస్తానని, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈనెల 13న జరిగే అసెంబ్లీ ఎలక్షన్లో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు, ఎంపీ అభ్యర్థి అయిన బి.వై.రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నాను.కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డ్ఇన్చార్జిలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అంతా సిద్ధం

**విశాలాంధ్ర-కర్నూలు సిటీ :** ఈ నెల 13న (సోమవారం) నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియకు అవసరమైన మెటీరియల్ పంపిణీ కొరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగరపాలక కమిషనర్ ఎ.భార్గవ్‌తేజ చెప్పారు. నగరంలో ఔట్ డోర్ స్టేడియం నందు డిస్పాచ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివారం ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేసే క్రమంలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూచించారు.శనివారం కర్నూలు నగరపాలక కార్యాలయంలోని పాత కౌన్సిల్ హాల్ నందు డిస్పాచ్ కేంద్రం సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. పంపిణీ ప్రక్రియపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రితో పోలింగ్ స్టేషన్లకు, పోలింగ్ సిబ్బంది రవాణా కోసం వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవాహనాలను సెక్టార్ల వారీగా కేటాయించి ఎస్టీబీసీ కళాశాల మైదానంలో సిద్ధంగా ఉంచామని రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ్‌తేజ తెలిపారు. అనంతరం నగర శివారుల్లోని రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ నందు విధులు నిర్వర్తించబోయే సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, వారికి రిసెప్షన్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్అధికారి,కర్నూలు అర్బన్ తహసీల్దార్ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది టీడీపీయే - నాగేంద్ర దంపతులు



**విశాలాంధ్ర-తుగ్గలి:** రాష్ట్రంలోటీడీపీ పార్టీయే అధికారంలోకి వస్తుందని రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ కర పత్రాలు పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పిటిసి వరలక్ష్మిలు ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళలకు, యువతకు,విద్యార్థులకు మరియు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలోకి దూసుకెళుతుందని తెలియజేశారు. కేంద్రంలో బిజెపి సహకారంతో రాజధాని మరియు పోలవరం పనులు పూర్తవుతాయని వారు తెలిపారు.కావున పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శాంబాబు సైకిల్ గుర్తుకు,ఎంపీ అభ్యర్థి నాగరాజు సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీను అధికారంలోకి తీసుకురావాలని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా విలువైన సమాచారం

**విశాలాంధ్ర-ఆదోని :**ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా ఓటర్లకు విలువైన సమాచారం అందజేస్తుందన్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పులు ఈ యొక్క యాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. ఓటర్ పోలింగ్ కేంద్రంపేరు, నెంబర్, సీరియల్ నెంబర్, మొదలకు విలు వైన సమాచారాన్ని ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా పొందవచ్చన్నారు.

# ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి- టీడీపీ అభ్యర్థి టి.జి.భరత్

**విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు:**ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ కర్నూలు ప్రజలను కోరారు. 49వ వార్డు పరిధిలోని ఈసీఎం కాంపౌండ్‌లో ఆయన టి.జి భరత్ భరోసాయాత్ర పేరుతో చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని ఆయన కోరారు. 45 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన తెలి పారు. గత పదేళ్లుగా అధికారంలో లేక పో యినా ప్రజాసేవలోనే ఉన్నామని ఆయన చెప్పారు. కర్నూ లును అభివృద్ధి చేయాలన్న తపన తనకుంద న్నారు. కర్నూల్లోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని 6 గ్యారెంటీలు తీసు కొచ్చి నట్లు ఆయన చెప్పారు. ఐదేళ్లలో ఈ ఆరు గ్యారెంటీలు అమలుచేసి కర్నూలుకు 20 ఏళ్ల అభివృద్ధిని అందిస్తానన్నారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. వైసీపీ అమలుచేసిన విధానాల వల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఉద్యోగాలు లేక యువత జీవితాలు ప్రశ్నార్థకమయ్యాయన్నారు. పెరిగిన ధరలతో ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితి వచ్చిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోకి పెట్టుబడులు వస్తాయన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా తన పాలన ఉంటుందన్నారు. ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న అన్ని ఇబ్బందులు తాను తీరుస్తానన్నారు. తన పాలన చూసి ప్రజలే మెచ్చుకునేలా చేస్తానని టి.జి భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, వార్డు ఇంచార్జి విక్రమ్ సింగ్, జనసేన నాయకులు పవర్, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీ.వో పేపర్లు తగలబెట్టారు.

# ముగిసిన అభ్యర్థుల ఎన్నికల ప్రచారం -విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ

**విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు :** గత 10 రోజుల నుండి సాగుతున్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. అభ్యర్థులు ఎక్కడ కూడా లౌడ్‌స్పీకర్ల ద్వారా ప్రచారం నిర్వహించకుడదు. మద్యం షాప్‌లుకూడా మూసీవేయాలని ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ మరి కొన్ని గంటల్లో జరగనుండగా అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడాని పెద్ద ఎత్తున డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే అధికారపార్టీ నేతలు వాలెంటీర్ల ద్వార డబ్బులు ఒక్కో నియోజకవర్గంలో ఒక విధంగా డబ్బులు ఓటర్లకు చేరవేసినట్లు తెలుస్తుంది. ప్రతిపక్ష టీడీపీ కూడా తన వంతుగా డబ్బుల పంపిణీకి సిద్ధమైంది. జిల్లాలో రూ 500 నుండి 3 వేల వరకు డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇవి కాకుండా కొన్ని నియోజకవర్గాల్లో చీరలు, గిఫ్టులు, మద్యం భారీఎత్తున ఓటర్లకు అంద చేస్తున్నారు. అధికారపార్టీ నేతలు బరి తెగించి పట్టపగలే డబ్బులు పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్యంను మంటకలుపుతున్నారు. గ్రామాలకు కట్టలు కట్టలు డబ్బులు తరలిపోతున్నా అధి కారులు చెక్‌పోస్టులు పెట్టాము, తనిఖీలు చేస్తున్నామని చెపుతున్నా నేటి వరకు డబ్బులు స్వాదీనం చేసుకున్నది లేదు. మద్యం కూడా ఇప్పటికే నేతలు సిద్ధం చేసి ఉన్నారు. వలస కూలీలను కూడా గ్రామాలకు చేరుకున్నారు. వలస కూలీలు పనిచేస్తున్న ప్రాంతాన్ని గుర్తించి వారు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరుతూ అభ్యర్థులు వారిని గ్రామాలకు రప్పించారు. సోమవారం పోలింగ్ జరగ నుండటంతో ఇప్పటికే జిల్లాలో 70శాతం డబ్బుల పంపిణీ జరిగినట్లు తెలుస్తుంది. అధికార,ప్రతిపక్షపార్టీలు డబ్బుల పంపిణీలో పోటీ పడుతున్నట్లు తెలుస్తుంది. డోన్ మంత్రి నియోజక వర్గంలో ఓటుకు రూ.1500 పంపిణీ చేసినట్లు తెలుస్తుంది. శ్రీశైలంలో అధికారపార్టీ నేత ఓటుకు రూ.2.వేలు పంపిణీ చేశారంటున్నారు.ఇన్ని రోజుల పాటు రాజకీయపార్టీల నాయకుల ప్రచారం ఒక ఎత్తు అయితే డబ్బుల పంపిణీ కీలకంగా మారనుంది. గ్రామాల్లో ఓట్ల పండగ వాతావరణం నెలకొంది. రాజకీయాలు నాయకులు డబ్బు, మందు పంపిణీ చేస్తుండటంతో ఈ రెండు రోజులు పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడనుంది. అన్ని రాజకీయపార్టీలు డబ్బులు పంపిణీ చేస్తే డబ్బులు తీసుకున్న ఓటరు మహాశయుడు చివరకు ఏపార్టీ వైపు మొగ్గుచూపుతారో వారిదే విజయం.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఉచిత రవాణా అల్పాహారం,భోజన సదుపాయం-జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన

**విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు:** పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది వారికి కేటాయించిన నియోజకవర్గాల డిస్పాచ్ సెంటర్లకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత రవాణా సదుపాయం కల్పించడం జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు వారికి కేటాయించిన నియోజకవర్గాల డిస్పాచ్ సెంటర్లకు వెళ్లేందుకు 120 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ బస్సుల్లో ప్రయాణించే ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఉచిత రవాణా కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. మే 12వ తేదిన ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఉ.4:30, ఉ.5:30, 6:30 గం.లకు కర్నూలు నుండి పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలకు వెళ్లేందుకు, అదే విధంగా మే 12 వ తేదీన ఉ.4:30, ఉ.5:30, 6:30 గం.లకు పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల నుండి కర్నూలుకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని బస్ స్టేషన్లలో ప్రత్యేక బస్సు కౌంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### పోలింగ్ సిబ్బందికి అల్పాహారం,భోజన సదుపాయం

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోలింగ్ కేంద్రాలకు ముందు ఆదివారం సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. వీరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా స్నాక్స్, అల్పాహారం,భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీల ద్వారా నాణ్యమైన ఆహారాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఉద్యోగులకు 12వ తేది సాయంత్రం 5.గం.లకు టీ, స్నాక్స్, రాత్రి 7.గం.లకు అన్నం, పప్పు, కూర, సాంబార్, ఊరగాయ, పెరుగుఅన్నం, పండ్లు, వాటర్ బాటిల్ (500 మి.లీ) ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పోలింగ్ రోజున అల్పాహారం ఉ.6గం.ల నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో ఉగ్గాని తో పాటు రెండు బజ్జీలు, ఉప్మా చట్నీ, వాటర్ బాటిల్, మధ్యాహ్న భోజనం మ.12.గం.ల నుండి అందుబాటులో ఉంటాయని, అందులో అన్నం, పప్పు, కూర, సాంబార్, ఊరగాయ, పెరుగు అన్నం, వాటర్ బాటిల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5.గం.లకు టీ మరియు బిస్కెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా పోలింగ్ పూర్తి అయిన తర్వాత అరటిపండ్లు, చిన్న బిస్కెట్ పాకెట్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం-ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**విశాలాంధ్ర-ఆదోని :** ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధమని ఆదోని ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను తనిఖీలు చేశారు. ఆదివారము జరగబోయే డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం లో 256 పోలింగ్ కేంద్రాలు, అందులో రూరల్ 97 మరియు అర్బన్159 కేంద్రాలు ఉన్నాయి పోలింగ్ రోజుకు 35 మంది వీడియో గ్రాఫర్లు, ఒక పోలింగ్ కేంద్రానికి ఒక పిఒ, ఇద్దరు ఏపీవో, ఇద్దరు ఓపిఓ సెక్యూరిటీ బందోబస్తు చొప్పున 6 మంది సిబ్బంది రిజర్వుల్లో కలిపి 256 పోలింగ్ కేంద్రాలకు గాను 1800 మంది పి ఓ/ఏపీవో/ఓపిఓ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 256 మంది బి ఎల్ వో లు , 28 మంది సెక్టర్ ఆఫీసర్లు, ముగ్గురు బి.ఈ.యల్ ఇంజనీర్స్, సమస్యాత్మకమైన ప్రాంతాల్లో 49 మంది మైక్రో అబ్జర్వర్లు, 30 మంది ఎన్.ఎస్.ఎస్ / యన్.సి. సి వాలంటీర్స్, ఎలక్షన్ డ్యూటీ సంబంధించి 100 మంది, మరియు మెడికల్ స్టాఫ్ 250 మంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, షామియానా ఏర్పాటు చేశామన్నారు.ఆదోని నియోజకవర్గం లో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 లో భాగంగా పటిష్టమైన ఓటరు జాబితాను సిద్ధం చేశామన్నారు ఆదోని నియోజకవర్గం లో మొత్తం 2,63,058 అందులో పురుషులు 1,30,364 మహిళలు 1,32,642 థర్డ్ జెండర్ 52 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

### ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా విలువైన సమాచారం

ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా ఓటర్లకు విలువైన సమాచారం అందజేస్తుందన్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పులు ఈ యొక్క యాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. అలాగే ఓటర్ యొక్క పోలింగ్ కేంద్రంపేరు, నెంబర్, సీరియల్ నెంబర్, మొదలకు విలువైన సమాచారాన్ని ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా పొందవచ్చు అన్నారు.

## ఎన్డీయే కూటమిని నమ్మే స్థితిలో ఓటర్లు లేరు

**విశాలాంధ్ర- ఆదోని :** బీజేపీ,టీడీపీ, జనసేన కూటమిని, ఆ పార్టీల నాయకులను వారిచ్చిన హామీలు నమ్మే స్థితిలో ఆదోని ప్రజలు లేరని ఇండియా కూటమి అభ్యర్థి రమేష్‌యాదవ్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మట్కార్‌గేరి, అరుంజ్యోతినగర్, ఖునిమొహల్లాలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా చేపట్టిన బహిరంగ సభ అట్టరఫ్లాప్ అని, టీడీపీ, జనసేన నాయకులు ప్యాకేజీలు తీసుకొని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రజల నుండి స్పందన లేకపోవడంతో బీజేపీ, వైకాపా పార్టీలు ఓట్లకు నోట్లు పంచుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసేందుకు నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, నిరుద్యోగ యువతీ, యువకులు, ఉద్యోగులు సిద్ధంగా వున్నారని, ఆదోనిలో వైసీపీకి కాంగ్రెస్ మధ్య పోటీ నెలకొందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందని, రాహుల్‌గాంధీ పీఎం అవుతారని, రాష్ట్రానికి పదేళ్ల పాటు ప్రత్యేక హెూదాతో పాటు ఆదోనిలో మూతపడిన పరిశ్రమలు ప్రారంభించి, నీటి సమస్య పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి చేస్తానని రమేష్‌యాదవ్ అన్నారు. ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అజయ్‌బాబు, లక్ష్మీరెడ్డి, సుదర్శన్, కల్లుబావి రాజు, శేక్షావలి, సీపీఎం నాయకులు ఈరన్న, గోపాల్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టిప్రకాష్, దిలీప్‌దోకా, వీరేష్, మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు చల్లని వస్తువులు పంపిణీ

**విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు :** వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది సంక్షేమమే పరమావధని, ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బంది పడకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీక్యాంపు కార్యాలయంలో ట్రాఫిక్ విభాగపు పోలీసులకు చలువ అద్దాలు, చల్లని నీళ్ల సీసాలు , తెల్లటి శిరస్త్రాణంలను జిల్లా ఎస్పీ అందజేశారు. వేసవిలో రోడ్లపై గంటల తరబడి ఎండలో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ గౌతమి, ట్రాఫిక్ పోలీసులున్నారు.

## ఇక 48 గంటలు నిశ్శబ్ద సమయం పాటించాల్సిందే

### జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి. డా.జి సృజన

**విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు:** పోలింగ్ ముగింపుకు 48 గంటలు ముందు నిశ్శబ్ద సమయం పాటించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన శనివారం ఒకప్రకటనలో తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 6 గంటల నుండి సైలెన్స్ పీరియడ్‌ను పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు బహిరంగ సభలు, రోడ్ షోల్లో పాల్గొనకూడదని, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం నిలిపివేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఓటర్లు కాని రాజకీయ పార్టీల నాయకులు జిల్లాలో ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికల ప్రచారాలు

**విశాలాంధ్ర తుగ్గలి:** పార్లమెంట్ మరియు అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు శనివారం సాయంత్రం ప్రశాంతంగా ముగిసాయి. 13వ తేదీ సోమవారం ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో తమఓటుహక్కును వినియోగించుకోనున్నారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల యందు ఎన్నికల నిర్వహణ అధికారులు ఓటర్లకు సంబంధించి అన్ని వసతులను సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.జూన్ 4న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల భవిష్యత్తు తేలనుంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జి నాగార్జున

**విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు:** స్థానిక నర్సింహారెడ్డి నగర్‌కు చెందిన గంటె పోగు నాగార్జున కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ లాజరస్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావు పార్టీ కార్యాలయంలో నాగార్జునకు పార్టీ కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. నాగార్జున మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర, కాంగ్రెస్ పార్టీ చేసిన నాటి శాశ్వత పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామని, రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని మేమంతా కోరుకుంటున్నాన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్‌బాబు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ లాజరస్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాద్రిబాష, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12 మే, 2024



# టీడీపీలోకి దేగలహాల్ సర్పంచు

**విశాలాంధ్ర-చిప్పగిరి:** మండల పరిధిలోని దేగులహాలు సర్పంచు నీలకంత ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ సమీక్షంలో దేగలహాల్‌కు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మీసాల లక్ష్మి స్వామి, లోకేష్, పులికొండ, భాస్కర్, సుంకప్ప, గోవింద రాజులు, హనుమంతు, ధనుంజయ, శివమణితో పాటు మరో 50 కుటుంబాలతో పాటుగా సర్పంచు నీలకంత చేరారు. హాలహర్వి మండల పరిధిలోని కోక్కర చెడు గ్రామానికి చెందిన ఆనంద్, శివ, రవి, మీసాల నరసింహులు తో పాటు మరో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో వారందరికీ టిడిపి కండవాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ నీలకంత మాట్లాడుతూ పది సంవత్సరాలుగా వైసీపీలో ఉంటూ పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తూనే వస్తున్నామని అయినప్పటికీ ప్రస్తుత నాయకులు తమను గుర్తించకపోవడంతోని పార్టీని వీడి టీడీపీ చేరడం జరిగిందని, గ్రామ సర్పంచ్ ఆవినప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో గ్రామ ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానని, అందుకనే గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు గ్రామ అభివృద్ధి కొరకు సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల కొరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో మెచ్చి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. ముఖ్యంగా మండలంలో మరి కొన్ని గ్రామాల సర్పంచులు టిడిపిలో చేరుతారన్నారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## గ్రామాల్లో ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా గ్రామాల్లో దండోరా వేయించాలి -జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

**విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు :** ఈ నెల 13న పోలింగ్ ను సజావుగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి.సృజన రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం పోలింగ్ సన్నద్ధత, ఓటర్ టర్న్ అవుట్ యాప్ తదితర అంశాల పై రిటర్నింగ్ అధికారులతో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో, ఎంపీడీవో, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో జిల్లా కలెక్టర్ డాజి.సృజన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఈవిఎంలను ఫస్ట్ లెవెల్ చెక్ అప్ చేయడంతో పాటు ఈవిఎమ్ కమిషనింగ్ చేసి ఏ ఈవిఎమ్ లు పని చేస్తున్నాయని చెక్ చేయడంతో పాటు, పని చేయని ఈవిఎమ్ మెషీన్ లను తీసివేయడం కూడా జరిగిందని అందువల్ల ఈ సారి ఈవిఎమ్ ల రీప్లేస్మెంట్ ఉండకపోవచ్చునన్నారు.పోలింగ్ రూమ్ లను శుభ్రం చేయించడం, వాష్ రూమ్ లలో టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్ ఉండడం, వాష్ రూమ్ లలో బకెట్, మగ్గు ఉందో లేదో చూసుకోవడం, అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద షెడ్, బ్యారికేడింగ్, కుర్చీలు, త్రాగు నీరు, గొడుగులు, పోలింగ్ కేంద్రాల బయట లైటింగ్ ఏర్పాట్లు చేయించడం లాంటి పనులను ఎంపిడిఓ లు పర్యవేక్షించాలన్నారు.. కరెంట్ కోత లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఒకవేళ అనుకోని పరిస్థితులలో కరెంట్ పోయిన

పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాలలో వెలుతురు ఉండే విధంగా రీఛార్జ్ బ్యాటరీ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు..పోలింగ్ జరిగే సమయంలో క్యూ లైన్ లో ఉండే ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినట్లయితే సంబంధిత వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి తీసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు సూచనలు జారీ చేయడం జరిగిందని, సంబంధిత రిటర్నింగ్ అధికారులు కూడా పోలీస్ అధికారులతో లా అండ్ ఆర్డర్ సమీక్ష నిర్వహించుకొని ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే భరోసాని ఇచ్చే విధంగా ప్రెస్ మీట్ పెట్టడం కానీ లేదంటే పత్రికా ప్రకటన రూపంలో ప్రజలకు తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మే 11 వ తేది సాయంత్రం 6 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని, సైలెన్స్ పీరియడ్ మొదలైనప్పటి నుంచి ప్రోటోకాల్ ప్రకారం చేయాల్సిన పనులను చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2,204 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి లొకేషన్ లో కూడా కనీసం ఒక వీల్ చైర్ ఉంటుందని, 3 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒక్కటే లొకేషన్ లో ఉన్నట్లయితే 2 వీల్ చైర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వాటిని హ్యాండిల్ చేయుటకు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి ఏ విధంగా అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేస్తున్నారనే వివరాలను కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ని అడిగి తెలుసుకున్నారు.టెలి కాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీలోకి కొనసాగుతున్న చేరికలు

**విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ :** పట్టణం లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్, యూత్ నాయకులు బాషల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో వైసీపీలోకి 9వ వార్డు టీడీపీ శ్రేణులు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా వారికి పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ బూటకపు మ్యానిఫెస్టో తర్వాత వైసీపీలోకి మరింతగా పెరిగిన చేరికలు పెరిగాయాన్నారు. చివరి ఘడియ వరకు వైస్సార్సీపీలోకి చేరికలు కొనసాగడం విజయానికి నాందని భావిస్తున్నామని శిల్పా పేర్కొన్నారు.

# ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు నిర్మాతలు ఓటర్లే - టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి

**విశాలాంధ్ర- కోవెలకుంట్ల :** యావత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలారా ఓటు వేసే ముందు ఒక నిమిషము ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మీ భవిష్యత్తును మీరే తీర్చిదిద్దుకోండని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కోవెలకుంట్ల లో శనివారం తన స్వగృహం నందు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ తన రాజకీయ జీవిత ప్రస్థానంలో ఎక్కడ కూడా అవినీతిపరుడంటూ విమర్శలు చేయడానికి కూడా అవకాశం ఇవ్వని చంద్రబాబు ఒకవైపు అయితే మొదటి సారి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలోని సహజ వనరులు దోచుకుంటూ అవి చాలదు అంటూ రాష్ట్ర ప్రజల భూములపై కన్ను వేసి నల్ల చట్టాలను అమలుపరిచే దోపిడి దారుడు జగన్మోహన్‌రెడ్డి మరోవైపు నిలిచారన్నారు. దూర దృష్టితో హైదరాబాదుకు దీటైన హైటెక్ సిటీని నిర్మించి వేల కోట్లతో ఆదాయంతో పాటుగా లక్షలాదిమందికి ఉపాధిని కల్పించే కంపెనీలను తీసుకువచ్చి రాష్ట్ర తలరాతన మార్చిన ఒకే ఒక నాయకుడు చంద్రబాబు నాయుడు భౌగోళికంగా అందరికీ సమానదూరంలో ఉండే ప్రాంతం,సహజంగా కృష్ణా నది నీటి లభ్యత కలిగినటువంటి మంగళగిరిని రాష్ట్ర రాజధానిగా ఎన్నుకొని భవిష్యత్తులో రాజధాని ప్రాంతానికి నీటి కొరత లేకుండా దూర దృష్టితో ఆలోచించిన విజినరి చంద్రబాబు నాయుడు ఒకరైతే మూడు రాజధానులు అంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అసలు రాజధాని అంటూ ఏదో తెలియని పరిస్థితులలో రాష్ట్రాన్ని నెట్టిన మహానుభావుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేని విధంగా మద్యం రేటును పెంచి కల్తీ మద్యాన్ని ప్రభుత్వ మద్యం దుకాణాల చేతనే అమ్మిస్తూ ప్రజల ఆరోగ్యంతో పాటు వారి జీవితాలను నాశనం చేస్తున్న దోపిడీదారుడు జగన్మోహన్ రెడ్డిఅనేకమైన అక్రమాలు దుశ్చర్యలకు పాల్పడి ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును అంధకారంగా మార్చివేసిన జగన్మోహన రెడ్డికి బుద్ధి చెప్పేలా తెలుగు ప్రజలు మీ అమూల్యమైన ఓటు తెలుగుదేశం పార్టీకి వేసి వేయించి చరిత్రలో గుర్తుండిపోయే మెజార్టీతో ప్రతిఒక్క అభ్యర్థిని గెలిపించాలంటూ తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు.

# ఘనంగా మాతృ దినోత్సవం

**విశాలాంధ్ర-నంద్యాల :** స్థానిక ఎల్ కెఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విమలా మనోవికాస్ చైర్మన్ ఉషాకిరణ్, పాఠశాల డైరెక్టర్ డా.కవిత,ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఉషా కిరణ్ మాట్లాడుతూ మన జీవితంలో తల్లి పాత్ర చాలా గొప్పదని, మన నిజ జీవితంలోమొట్టమొదటి ఉపాధ్యాయురాలు అమ్మని, తర్వాత టీచర్ అన్నారు. అమ్మను వర్థిస్తారని తర్వాత ఉపాధ్యాయులు వస్తారని క్రమ శిక్షణకు మారు పేరుగా తమ పిల్లలను తయారు చేసేది అమ్మ అన్నారు. ప్రతి ఇంట్లో దేవుడు ఉండలేదు గనుక అమ్మను సృష్టించాడన్నారు. తల్లికి ఎలాంటి స్వార్థం లేకుండా తన పిల్లలను పెంచుతుందని, నిజ జీవితంలో క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు.అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## ఆర్ క్రిష్ణయ్యపై దాడి దారుణం

**విశాలాంధ్ర-కర్నూల్ ఎడ్యుకేషన్ :** శ్రీకాళహస్తిలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై సంఘవిద్రోహశక్తులు దాడి చేయడం దారుణమని యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు బి.తిమ్మయ్య తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బడుగు బలహీనర్గాల బీసీ అభ్యున్నతికి, రాజకీయ హక్కులకోసం పోరాడుతూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఆర్.కృష్ణయ్య రాజ్యసభ సభ్యుడు పై రాళ్ళతో దాడిచెయ్యడాన్ని యాదవ హక్కుల పోరాట సమితి, బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో అయ్యన్న యాదవ్, జే.వి.కృష్ణయ్యయాదవ్, నాగేశ్వరరావు యాదవ్, వెంకటారాముడు యాదవ్, రాముడు యాదవ్,శేఖర్ యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ముస్లింలకు మంచి చేసే వైసీపీని గెలిపిద్దాం

**విశాలాంధ్ర - నంద్యాల :** ముస్లింలకు మంచి చేసిన, మంచి చేస్తున్న జగన్ మోహన్ రెడ్డిని వైఎస్సార్సీపీని ఎన్నికల్లో గెలిపిద్దామని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేద్దామని నంద్యాల పట్టణంలో

ఉలేమాల సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయాన్ని ప్రకటించారు. శనివారం నంద్యాల పట్టణంలో ఉలేమాల సమావేశం నిర్వహించి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించి నిర్ణయాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సీఎంగా జగన్ మోహన్ రెడ్డి, నంద్యాలలో ఎమ్మెల్యేగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి ప్రత్యేకంగా సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలేమాలు మాట్లాడుతూ 13వ తేది జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ముస్లిం సమాజం ఎవరికి ఓటు వేయాలా? ఎవరు ముస్లింల శ్రేయస్సుకు పాటుపడుతున్నారు? ఎవరు ముస్లింలను మోసం చేస్తున్నారు? అనే ప్రధాన అంశాలను చర్చించి ఉలమాలు అందరు ఏకగ్రీవంగా తమ నిర్ణయాన్ని ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఒక్క నిమిషం కూడా ముస్లిం సమాజం గురించి ఆలోచించకుండా బీజేపీతో కలిసి, ఎన్డీఏ కూటమిలో చేరి ముస్లింలకు ఉన్న 4శాతం రిజర్వేషన్లను తీసువేసేందుకు సిద్ధం అవుతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించారని, తద్వారా తమ పిల్లల భవిషత్తు బాగుపడిందన్నారు. నేడు ఎన్డీఏ కూటమి చంద్రబాబు రిజర్వేషన్లు తీసివేస్తామని చెప్పడం వల్ల ముస్లిం సమాజానికి తీరని నష్టం కలుగుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఖలీల్ అహ్మద్ షాబ్ ,మౌలానా షఫీ ఉల్ల సహబ్, మౌలానా సలాం సాహెబ్, హఫీజ్, ఇంతియాజ్, అహ్మద్ మౌలానా రెహమాన్ సాహబ్, మౌలానా రఫీ సాహెబ్, మరియు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోండి- ఎమ్మెల్యే శ్రీదేవి

**విశాలాంధ్ర-తుగ్గలి:** ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలనందించే ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి తెలియజేశారు.శనివారం సాయంత్రం మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం లో పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి చివరి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే దత్తత గ్రామానికి పలు హామీలను ఇచ్చారు.దత్తత గ్రామానికి ప్రచారానికి విచ్చేసిన కంగాటి శ్రీదేవి కు గ్రామ వైసీపీ నాయకులు మరియు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ గ్రామ సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ల వ్యవస్థల ద్వారా ఇళ్ల ముందుకే సంక్షేమ పథకాలను అందించే వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని ప్రజలను కోరారు.వైసిపి ఐదు సంవత్సరాల పాలనలలో భేదాభిప్రాయాలు లేకుండా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించామని ఆమె తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు ఎంతో ఆర్థిక భరోసాను కల్పించామని తనను మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే జొన్నగిరి గ్రామ చెరువుకు హంద్రీనీవా ద్వారా డైరెక్ట్ పైపులైన్ తో గ్రామానికి నీరు అందిస్తామని ఆమె తెలిపారు.నాలుగు కోట్ల నిధులతో జొన్నగిరికి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీరు అందించే బాధ్యత తీసుకుంటానని వైసిపి ప్రభుత్వం మరోసారి ఏర్పడ్డాక కోటికి పైగా నిధులతో జొన్నగిరి గ్రామం నందు ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ప్రజలందరూ మరోమారు గుర్తించుకొని ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావున అన్ని సంక్షేమ పథకాలు ఇంటికి అందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి,ఎంపీ అభ్యర్థి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంతాదేవి,వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప,జొన్నగిరి విద్యా కమిటీ చైర్మన్ రఘు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

**విశాలాంధ్ర-జూపాడుబంగ్లా:** వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమని టీడీపీ మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. శనివారం తుడిచెర్లలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజల వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు పూర్తిగా విసుగు చెందారన్నారు. ప్రతిఒక్కరూ సైకిల్‌గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యను ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను అత్యధిక మెజారితో గెలిపించుకోవాలని కోరారు.సంపత్ కుమార్ యాదవ్, దేరంగుల శంకర్, సురేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, సంజన, అయ్యన్న ,ఐటీడీపీ నాయకులు అహమ్మద్, చాకలి రామకృష్ణ ,ప్రసాద్, దస్తగిరి, సాలె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నడిపించే నాయకుడు కావాలా... నరరూప రాక్షసుడు కావాలో ప్రజలు తేల్చుకోండి- మాజీ సీఎం చంద్రబాబు

**విశాలాంధ్ర - నంద్యాల :** నడిపించే నాయకుడు కావాలో, నరరూప రాక్షసుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలో శనివారం మధ్యాహ్నం స్థానిక రాజ్ థియేటర్ సర్కిల్‌లో జరిగిన ఎన్నికలసభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాటాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా వైజాగ్‌లో ప్రమాణస్వీకారం చేస్తా అంటున్నాడని, ఇడుపులపాయలోని నీ తండ్రి సమాధి వద్ద ప్రమాణ స్వీకారం చేస్తే ఇంకా బాగుంటుందని ఎద్దేవా చేశారు. చెల్లి చీర మీద సెటైర్లు వేయడం జగన్ కే చెల్లిందని చంద్రబాబు అన్నారు. పెద్ద సైకో తాడేపల్లిగూడెంలో ఉంటే చిన్న సైకో నంద్యాలలో ఉన్నాడని, పవన్ కుటుంబ సభ్యుడైన అల్లు అర్జున్ ఎన్నికల్లో తన ఇంటికి పిలిపించుకొని జనసేన జెండాలతో స్వాగతం పలికించుకుని నీచ రాజకీయానికి పాల్పడ్డాడన్నారు. ఇదిసండే ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయమన్నారు. జగన్‌కు కూల్చడం తప్ప నిర్మించడం తెలియదని, అందుకే ప్రజా వేదికను కూల్చాడన్నారు. జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని, ఇల్లు లేదని చెప్పే జగన్‌కు ఇక జైలే ఇల్లు కాబోతుందన్నారు. అమరావతిని నాశనం చేశాడని, మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు. జగన్ ను గెలిపిస్తే మీ జీవితాలు నాశనమవుతాయని హితవు పలికారు. 70శాతం పోలవరం పనులు పూర్తిచేసిన ఘనత తనకే దక్కుతుందని, ఈ పనులు పూర్తయి రాయలసీమకు నీరు అందించాలని అనుకున్నానని అన్నారు. నంద్యాలలో రోడ్లు వెడల్పు చేసిన ఘనత తమదేనని, 1400 ఇల్లు నిర్మిస్తే వాటికి జగన్ రంగులు వేసుకున్నాడని, మీకు పది రూపాయలు బటన్ నొక్కి రూ.100లు లాగుతున్నాడన్నారు. జగ్గుభాయ్ జేబ్రాండ్ తెచ్చి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నాడని, తాను వస్తే మంచి మద్యం తక్కువ ధరకు ఇస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. మద్య నిషేధంపై జగన్‌ను ప్రజలు నిలదీయాలన్నారు. సెప్టెంబర్ 9న తాను నంద్యాలకు వస్తే ఉదయాన్నే తలుపు తడితే దొంగలనుకున్నానని, చివరికి బయట దొంగ పోలీసులు వచ్చారన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిని నోటీసు లేకుండా అరెస్టు చేసిన ఘనత పోలీసులదేనని, ఇది అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. తనను జైలులో చంపాలని సైకో జగన్ ప్రయత్నించాడని, క్లైమూర్ మైన్స్ పేల్చుతేనే తాను బ్రతికానని, ఈ సైకో ఒక లెక్కనా అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో, కేంద్రంలో ఏర్పడుతుందని, నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరిని, ఎమ్మెల్యేగా ఫరూక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు కోరారు. పవన్ కళ్యాణ్ వంటి గొప్ప నాయకుడు తనకు అండగా నిలవడం తన అదృష్టమన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఫరూక్, బైరెడ్డి శబరితో పాటు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తులసిరెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, రామచంద్రరావుతో పాటు స్థానిక కౌన్సిలర్లు, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇక ముగిసిన ఎన్నికల ప్రచారం.. పంపిణీలకు సిద్ధమైన అభ్యర్థుల అనుచర గణం

**విశాలాంధ్ర- వెల్దుర్తి:** హెరాహెరీగా ఇరు పార్టీలు ప్రచారం మండలంలో టిడిపి వైసిపి చివరి రోజు కావడంతో హెరాహెరీగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి రోడ్ షో లో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు వెల్దుర్తి పట్టణాన్ని వేధిస్తున్న తాగునీటి సమస్యను మూడున్నర కోట్ల రూపాయలు వెచ్చించి పరిష్కరించడంతోపాటు 12 కోట్ల వ్యయంతో రామళ్లకోట రహదారిని పూర్తిచేసి, రోడ్డు సౌకర్యం గ్రామాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేసి పూర్తి చేసా మన్నారు. వెల్దుర్తి పట్టణంలో దాదాపుగా రూ.7 కోటతో 30 పడకల ఆసుపత్రి నిర్మించలేదా అని తెలియజేశారు. ఎన్నో గ్రామాలకు రహదారులు మా ప్రభుత్వంలో ఇది అభివృద్ధి కదా అని తెలియజేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి చేయకపోగా అనవసరమైన నిందలు వేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్న టిడిపి నేతలకు తగిన బుద్ధి చెప్పాలని, పత్తికొండ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి ప్రజలకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరో అవకాశం ఇవ్వండ ప్రజలను కోరారు, కర్నూల్ ఎంపీ అభ్యర్థి బివై రామయ్యకు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి,మండల కన్వీనర్ రవి రెడ్డి, యువ నాయకులు రామ్మోహన్ రెడ్డి, మండల గృహ సారథుల కన్వీనర్ సమీర్ రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జున రెడ్డి, బోయిని పల్లె అశోక్ రెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, భారీగా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కేఈ శ్యాంబాబు గెలుపుకు ప్రచారం చేపట్టిన పార్టీ నేతలు

మండల కేంద్రంలో పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఈ శ్యాంబాబు, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు గెలుపు కోసం మాజీ ఎంపీపీ ఎల్.ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్ జోరుగా ఇంటింటి నిర్వహించి టీడీపీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో కేఈ నికలేష్ గౌడ్, బొమ్మిరెడ్డి పల్లి సుబ్బరాయుడు, మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మనశంకర్ రెడ్డి, సుదేపల్లెజయరాముడు, రమాకాంత్‌రెడ్డి, మల్లికార్జున, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు చల్లని వస్తువులు పంపిణీ

**విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు :** వేసవి తాపం నుండి ఉపశమనం కలి గించేందుకు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది సంక్షేమమే పరమావదని, ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బంది పడకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకుం టూ విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీక్యాంపు కార్యాలయంలో ట్రాఫిక్ విభాగపు పోలీ సులకు చలువ అద్దాలు, చల్లని నీళ్ల సీసాలు , తెల్లటి శిరస్త్రాణంలను జిల్లా ఎస్పీ అందజేశారు. వేసవిలో రోడ్లపై గంటల తరబడి ఎండలో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ గౌతమి, ట్రాఫిక్ పోలీసులున్నారు.